# 23

## సంఘము :

# దాని సంగీతము (1)

### క్రొత్త నిబంధన

1. **"క్రైస్తవుడు" అనే పదం ఏ నిబంధనకు చెందినది (అపొ. 11:26; 2 కొరింథీ. 3:8)?**
2. **సంఘము ఏ నిబంధనకు చెందినదైయుంది (మత్తయి 16:18; అపొ. 20:28)?**
3. **క్రొత్త నిబంధన ఎప్పుడు అమలులోనికి వచ్చింది (హెబ్రీ. 9:16, 17)?**
4. **రోమీయులు, ధర్మశాస్త్రానికి ఎలా మృతులుగా చేయబడ్డారు (రోమా 7:4)?**
5. **క్రైస్తవులు ప్రభువును ఎలా సేవిస్తారు? ఎందువలన (రోమా 7:6)?**
6. **ధర్మశాస్త్రానికి తిరిగి వెళ్లడంలో ఉన్న విరుద్ధమైన స్థితిని చర్చించుము (రోమా 7:2, 3)?**
   ఎ. ధర్మశాస్త్రానికి తిరిగి వెళ్లడంలో యిమిడియున్న కర్తవ్యమేమి (గలతీ. 5:3)?
   బి. అలాటి పోకడలోగల ఘోరమైన ఫలితమేమి (గలతీ. 5:4)?

### క్రొత్త నిబంధన సంగీతము

1. **ఈ లేఖన భాగాలను జాగ్రత్తగా చదువు:**
   ఎ. "అంతట వారు కీర్తన పాడి ఒలీవల కొండకు వెళ్లిరి" (మత్తయి 26:30; మార్కు 14:26).
   బి. "అయితే మధ్యరాత్రివేళ పౌలును, సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచునుండిరి; ఖయిదీలు వినుచుండిరి" (అపొ. 16:25).
   సి. "ఈ హేతువుచేతను అన్యజనులలో నేను నిన్ను స్తుతింతును, నీ నామ సంకీర్తనము చేయుదును ..." (రోమా 15:9).
   డి. "కాబట్టి ఆత్మతో ప్రార్థనచేతును, మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును" అనగానేమి (1 కొరింథీ. 14:15).
   ఇ. "అయితే ఆత్మ పూర్ణులైయుండుడి. ఒకనినొకడు కీర్తనలతోను సంగీత ములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు ..." (ఎఫెసీ. 5:18, 19).
   ఎఫ్. "సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో

దేవుని గూర్చి గానము చేయుచు ...” (కొలస్సీ. 3:16).

జి. “–నీ నామమును నా సహోదరులకు ప్రచురపరతును, సమాజముమధ్య నీ కీర్తిని గానము చేతును” అనెను (హెబ్రీ. 2:12).

హెచ్చ్. “... ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము. అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదుము” (హెబ్రీ. 13:15).

ఐ. “మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్థనచేయవలెను; ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను” (యాకోబు 5:13).

## కొటేషన్లపై ప్రశ్నలు

**1. సంగీతంలో ఎన్ని రకాలున్నాయి?**

వాయిద్య, గాత్ర సంగీతములు.

**2. ఇక్కడ యివ్వబడిన లేఖన భాగాలన్నిటిలో ఏ రకమైన సంగీతం ప్రత్యేకంగా చూపబడింది?**

**3. దేవుని స్తుతించడంలో, యేసును ఆయన శిష్యులును ఎలాటి సంగీతాన్ని వాడారు?**

**4. తమ మనోభావాలను పౌలు, సీలయనే సువార్తికులు ఎలా వ్యక్తపరచారు?**

**5. ఎఫెసీ, కొలస్సీలో ఉన్నవారిని ఏమి చేయుమని పౌలు అడిగాడు?**

**6. కీర్తనలు, సంగీతములు, ఆత్మ సంబంధమైన పాటలతో ఏమి చేయాలి?**

**7. తమ పని విషయంలో ప్రభువు శిష్యులను ఏ పరిమితిలో ఉంచాడు (మత్తయి 28:20)?**

**8. క్రీస్తు బోధను విడిచి ముందుకు సాగితే ఏమౌతుంది (2 యోహాను 9)?**

**9. క్రొత్త నిబంధనకు కలిపినా తీసివేసినా ఏమి జరుగుతుంది (ప్రకటన 22:18, 19)?**

**10. క్రీస్తు బోధను విడిచి దాన్ని దాటిపోతే వచ్చే ఫలితమేమి (2 యోహాను 9ఎ)?**

ఎ. బోధయందు నిలిచియుంటే వచ్చే దీవెన ఏమి (2 యోహాను 9బి)?

బి. బైబిలునుండి తీసివేసినా, కలిపినా ఏమౌతుంది (ప్రకటన 22:18, 19)?

**11. ఏ విధమైన సంగీతాన్ని దేవుడు ఆజ్ఞాపించాడు (ఎఫెసీ. 5:19; కొలస్సీ. 3:16)?**

**12. దేవునికి వేరొక అగ్నిని అర్పించిందెవరు (లేవీయ. 10:1ఎ)?**

ఎ. అన్యాగ్ని అనేది ఏమి (లేవీయ. 10:1సి)?

బి. ఆ సాహస కృత్యానికి వచ్చిన శిక్ష ఏమి (లేవీయ. 10:2)?

**13. ఆరాధనలో ప్రతి క్రైస్తవుడు ఎలా నడిపించబడాలి (2 కొరింథీ. 5:6)?**

**14. దేవుని సేవ విశ్వాసంవలన నడిపింపబడేది కాకుంటే ఏమౌతుంది (రోమా 14:23)?**

**15. ఫిలిప్పీయులు ఏమి చేయవలసినవారై ఉండిరి (ఫిలిప్పీ. 4:9)?**

ఎ. పౌలు పాడినట్టు ఎక్కడ వ్రాయబడింది (అపొ. 16:25; 1 కొరింథీ. 14:15)?

బి. పౌలు వాయిద్యాలను వాయించిందిగాని, లేక ఆజ్ఞాపించిందిగాని ఎక్కడ?